క్లుప్తంగా

సాయినగర్‌లో తాగునీటి కుళాయిలు ప్రారంభం


తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: నగరంలో గాజులరేగలోని సాయి నగర్ కాలనీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లనాటి తాగునీటి కల సాకారం అయ్యింది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సాయినగర్‌లో పబ్లిక్ కుళాయిలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ కె.రాజా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న సాయినగర్ కాలనీ వాసులకు కార్పొరేషన కుళాయిలు ద్వారా నీటి సరఫరా ప్రారంభించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీతం విద్యాసంస్థల డైరెక్టర్ శశిభూషణరావు, తదితరులు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారి ముఖచిత్రంతో కూడిన క్యాలెండర్ ఉత్తరాంధ్రాలోని ప్రతిఒక్కరి ఇంట్లోనూ ఉండాలని సీతం విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు అన్నారు. జ్ఞానభేరి వ్యవస్థాపకుడు ఆర్. సూర్యపాత్రో ఆధ్వర్యంలో రూపొందించిన పైడితల్లి అమ్మవారి క్యాలెండర్‌ను కళాశాల ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, చల్లని తల్లిని చూసిన వెంటనే మనసు ఆనందంతో పులకరిస్తుందన్నారు. అటువంటి తల్లి ముఖచిత్రంతో కూడిన క్యాలెండర్‌ను ప్రతి ఒక్కరికీ అందేలా కృషిచేయాలన్నారు. పైడితల్లి అమ్మవారి కళ్యాణ మండపంలో సైతం ఆలయ ఈఓ కె.ఎల్.సుధారాణి, ట్రస్టు బోర్డు సభ్యులు, పూజారుల సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం


వసంత విహార్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విజయనగరం: రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్ వసంత విహార్ వద్ద జరిగిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకునేందుకు చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, శాసన సభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి, సంక్షేమం ప్రజల చెంతకు చేరువవుతుందని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వై.రాజేష్, బి.పార్వతి, సుజాత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వంటపాత్రల వితరణ

విజయనగరం టౌన్: స్థానిక కంటోన్మెంట్ గూడ్స్‌షెడ్ వద్దనున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ఆలయ కమిటీ చైర్మన్ రెయ్యి శంకర్ రెడ్డి సుమారు రూ.30వేలు విలువైన వంటపాత్రలను మంగళవారం ఆలయ అర్చకులు సోమశేఖరాచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి నిత్యాన్న ప్రసాదం, అన్నప్రసాద వితరణకు సంబంధించి చాలా రోజులుగా వంటపాత్రల కొరత ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని శాశ్వతంగా ఉండే విధంగా వంటపాత్రలను అందజేశామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జీఓ 117తో నష్టం

విజయనగరం అర్బన్: ప్రభుత్వం తెచ్చిన జీఓ 117తో విద్యావ్యవస్థకు నష్టమే తప్ప మేలు లేదని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు అన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి, జిల్లా కమిటీ అధ్యక్షుడు డి.ఈశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం సీఎం జగన్ పాలన

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రరావు


విజయనగరం: కేక్ కట్ చేస్తున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్

విజయనగరం: ప్రజా శ్రేయస్సు కోరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన ఆదర్శవంతమైనదని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తయిన తరుణంలో మంగళవారం కోలగట్ల నివాసంలో మేయర్ విజయలక్ష్మి తదితరులు భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ చేయని విధంగా సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి ప్రజల బాధలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పాలనను అందిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పూసపాటిరేగ: కేక్ కట్ చేస్తున్న అప్పలనాయుడు ఇతర నాయకులు

జగనన్న ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మకం : ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: రాష్ట్రంలో సీఎం జగనన్న చేసిన ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ముగిసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని మొయిద ఎమ్మెల్సీ స్వగృహంలో మంగళవారం కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగడుగునా


నెల్లిమర్ల రూరల్: మొయిదలోని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న ఎమ్మెల్సీ పెనుమత్స, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలకు భరోసా ఇస్తూ పాదయాత్ర చేశారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ప్రవేశ పెట్టి గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యన్నారాయణ, సర్పంచ్ అట్టాడ కృష్ణ, నాయకులు అట్టాడ కనకారావు, దవళ లక్ష్మణరావు, గణపతి, వలంటీర్లు పాల్గొన్నారు.

పూసపాటిరేగలో...

పూసపాటిరేగ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా మంగళవారం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసు రావు, మహంతి జనార్దనరావు, కొత్తకోట శ్రీరాములు, ఎడ్ల రామకృష్ణ, టొంపల సీతారాం, పి.అప్పుడుదొర, బాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సామాజిక సమతా సంకల్పం


విజయనగరం రూరల్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు తదితరులు


సీతారామునిపేటలో అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ చేస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది


విజయనగరం అర్బన్: డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు

విజయనగరం రూరల్: విజయవాడలో ఈ నెల 19న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణను పురస్కరించుకుని ఈ నెల 9 నుంచి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా విజయనగరం మండలంలోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుప్పాడ గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కరుమజ్జి లక్ష్మి, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు కరుమజ్జి రాములప్పుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, పైడిరాజు, పరుశురాం, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీలు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సీతారామునిపేట, చిన బూరాడపేట గ్రామ సచివాలయాల పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటంతో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ నెల 19న విజయవాడలోని 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహాన్ని జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, పీఏసీఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు తదితరులు ముందుగా ఆయా సచివాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ రాంబార్కి రామలక్ష్మి, నాయకులు బెల్లాన రామారావు, రమణ, కార్యదర్శి అనూష పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో..

విజయనగరం అర్బన్: సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల కోసం పోరాడటంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన పోరాటాలు, త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. అంబేడ్కర్ చూపిన మార్గంలో అందరూ పయనించాలని కోరారు. విజయవాడలో ఈ నెల 19న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ తన కార్యాలయంలో మంగళవారం డాక్టర్ అంబేద్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు అప్పలరాజు దొర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సత్య కళాశాలలో సంక్రాంతి సంబరాలు


సత్య కళాశాలలో వేడుకగా సంక్రాంతి సంబరాలు

విజయనగరం అర్బన్: తోటపాలెం సత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. తొలిత గణపతి, బొమ్మల కొలువు వద్ద దీపారాధన చేసి కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంక్రాంతి సాంప్రదాయాలైన గంగిరెద్దులు ఆడించడం, హరిదాసులు గీతాలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం, సంక్రాంతి పొంగల్‌ను వండటం, తెలుగు అబ్బాయి మరియు తెలుగు అమ్మాయి పోటీలు, భోగి మంటలు, చిన్న పిల్లలకు భోగి పళ్లు పోయటం, సాంప్రదాయ పిండివంటలు ప్రదర్శన ఇలా అనేక రకాల కార్యక్రమాలను తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించారు. విద్యార్థులందరూ ఈ సంబరాలకు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సాయిదేవమణి, ఎన్‌సీసీ ఆఫీసర్లు కెప్టెన్ సత్యవేణి, ఉదయ్‌కిరణ్, ఎన్‌సీసీ అధికారి బి.సూరపునాయుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంబరంగా పింఛన్ల పంపిణీ


విజయనగరం: పెందుర్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విజయ్‌కుమార్‌కు పింఛన్ అందజేస్తున్న విజయనగరం 14వ సచివాలయం వలంటీర్ అన్సారీ

వైఎస్సార్ పింఛన్ కానుకను రూ.250 పెంచి మొత్తంగా రూ.3వేలు లబ్ధిదారులకు అందజేస్తుండడంతో అంతటా సంబరం నెలకొంది. పండగ ముందే వీటిని అందజేస్తుండడంతో తమ ఇళ్లల్లో సంక్రాంతి పండగ ముందే వచ్చిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు పెద్ద కొడుకుల్లా ఆదుకుంటున్నారని చెబుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే కావాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


నెల్లిమర్ల రూరల్: మొయిదలో వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు


నెల్లిమర్ల రూరల్: బూరాడపేట గ్రామంలో లబ్ధిదారుడికి పింఛన్ పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మెన్ పైడినాయుడు, అధికారులు

ప్రజారోగ్యానికే 'ఆరోగ్య సురక్ష'


డెంకాడ: చింతలవలసలో జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న పీఎంపీ మజ్జి గణపతిరావు


నెల్లిమర్ల రూరల్: మొయిదలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో రోగికి మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు

జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలుచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలకు హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ఆరోగ్య సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ అంచనాలకు మించి శిబిరాలకు ప్రజలు వస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలి


జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షురాలు ఆశాజాన్ తదితరులు

విజయనగరం టౌన్: జిల్లాలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరుతూ జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు వైఎస్సార్‌సీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షురాలు ఆశాజాన్ కోరారు. ఈ మేరకు కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసి సమస్యలు విన్నవించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జనవరి నెల చివరి వారంలో జిల్లాలో ఉన్న క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. రానున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయానికి క్రైస్తవులందరూ సహకరించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలాడ ఆనందరావు, కార్యదర్శి పెడ్రిక్, సహాయ కార్యదర్శి అలజంగి రాజు, జిల్లా వైస్ చైర్మన్ బిషప్ కె.జె.ఫిలోమాన్, కార్యదర్శి స్టీవెన్, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు శామ్యూల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకాపుల్లో ఐక్యతను పెంపొందిస్తాం

• సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు బంగారునాయుడు


జై తూర్పుకాపు కరపత్రాలు ఆవిష్కరణ

విజయనగరం: నియోజకవర్గ పరిధిలో తూర్పు కాపుల ఐక్యతను పెంపొందించి, సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తూర్పు కాపు యువజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన సంగంరెడ్డి బంగారు నాయుడు అన్నారు. నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తూర్పు కాపు సంఘం ఆయనను ఏకగ్రీవంగా నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జై తూర్పు కాపు కరపత్రాలను ప్రదర్శించారు. బంగారునాయుడు మాట్లాడుతూ అధిక శాతం జనాభా కలిగిన తూర్పుకాపులు అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. తనపై ఉంచిన బాధ్యతను ఒమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమాఖ్య పెద్దలతో మమేకమవుతూ నిర్దేశించిన కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానన్నారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, తూర్పు కాపు సంఘం ప్రతినిధులు, కార్పొరేటర్లు, సర్పంచులు, తూర్పు కాపు సమాఖ్య యువజన నాయకులు, పాల్గొన్నారు.

ఆడుదాం... ఆంధ్రా క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

• కొండకరకాం గ్రామంలో మండల స్థాయి పోటీలు
• మూడు రోజుల పాటు పోటీల నిర్వహణ


రాజీవ్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

విజయనగరం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం... ఆంధ్రా' క్రికెట్ మండల స్థాయి పోటీలకు కొండకరకాం గ్రామంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయనగరం మండలంలోని 13 గ్రామ సచివాలయల పరిధిలో విజేతలుగా నిలిచిన పురుషుల, మహిళల జట్లు మండల స్థాయిలో పోటీ పడనున్నాయి. కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు సందర్భంగా కొండకరకాం గ్రామంలో మైదానాలను ఎంపీపీ మామిడి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నారు. పురుషుల క్రికెట్, కబడ్డీ పోటీల్లో 13 జట్లు తలపడనుండగా, మహిళల కబడ్డీ పోటీల్లో జొన్నవలస, దుప్పాడ, సారిక, గుంకలాం, ద్వారపూడి జట్లు తలపడనున్నాయి. వాలీబాల్ పురుషుల పోటీల్లో 12 జట్లు తలపడనుండగా, బ్యాడ్మింటన్ పోటీల్లో 13 జట్లు తలపడనున్నాయి. బ్యాడ్మింటన్ మహిళల పోటీల్లో గొల్లలపేట, సారిక, బియ్యాలపేట, జొన్నవలస జట్లు తలపడనున్నాయి. అలాగే ఖో – ఖో పోటీల్లో 13 సచివాలయ నుంచి మహిళలు, పురుషుల జట్లు ఆయా జట్లతో పోటీ పడనున్నాయి. క్రీడాకారులను ఆయా సచివాలయాల పరిధి నుంచి బస్సులు, ఆటోల్లో తరలించనున్నామని ఎంపీపీ అప్పలనాయుడు, ఎంపీడీఓ గంటా వెంకటరావు తెలిపారు. పోటీలకు హాజరైన క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేయనున్నామని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు ఈ పోటీలకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కొండకరకాం జగనన్న కాలనీ లేఅవుట్ సమీపంలో క్రీడా పోటీలకు సిద్ధం చేస్తున్న మైదానాన్ని మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పీఈటీలు పరిశీలించారు.

నిరుద్యోగులను ప్రోత్సహించడం అభినందనీయం

• ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను మొయిదలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పెనుమత్స మాట్లాడుతూ జిల్లాలో ధీర ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఫౌండేషన్ ప్రతినిధి గంటా అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 41 గ్రంథాలయాలకు మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. ఫిబ్రవరిలో గ్రూప్స్ చదువుతున్న విద్యార్థులకు మాక్ టెస్టులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ధవళ లక్ష్మణరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రారంభం పోస్టర్ ఆవిష్కరణ


బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రారంభ పోస్టల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పూసపాటిరేగ: విజయవాడలో ఈ నెల 19న బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్న సందర్భంగా పూసపాటిరేగ మండల పరిషత్ కార్యాలయంలో విగ్రహ ప్రారంభ పోస్టల్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీలో న్యాయం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసు రావు, మహంతి జనార్దనరావు, ఎడ్ల రామకృష్ణ, పి.అప్పుడుదొర, టొంపల సీతారాం, కొత్తకోట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరానికి విశేష స్పందన


పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేస్తున్న పశు వైద్య సిబ్బంది

నెల్లిమర్ల రూరల్: మండలంలోని పల్లిపేట గ్రామంలో పశు సంవర్థక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి పాడి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో పాడి పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి టీకాలు వేశారు. ఎదకు రాని 12 పశువులకు, 8 చూడి ఆవులకు పశు వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించి మినరల్ మిక్చర్ ప్యాకెట్లను అందజేశారు. 11 లేగ దూడలకు నట్టల నివారణ మందును తాగించి దూడల యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు, సర్పంచ్ బంగారమ్మ, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చరిత్రలో నిలవనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఈ నెల 19వ తేదీన ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. కోలగట్ల నివాసంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాల వివరాల పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంతో దేశంలో ప్రజాస్వామ్యం వెల్లివిరిసే విధంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. అటువంటి మహనీయుని విగ్రహాన్ని 125 అడుగుల మేర నిర్మించి ప్రారంభించుకోవడం అందరి అదృష్టమని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ఎస్సీ, ఎస్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, రేగాన రూప దేవి, ధనలక్ష్మి, దుప్పాడ సునీత, పట్టా ఆదిలక్ష్మి, దాసరి సత్యవతి, బొంగ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.